GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 25 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



2లో

# సమాజాభివృద్ధిలో జర్నలిస్టులదే కీలక పాత్ర

- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి పొంగులేటి
- ఉత్సాహపూరిత వాతావరణంలో ఐజెయు జిల్లా మహాసభ
- హాజరైన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విరాహత్ అలీ, రాంనారాయణ

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్)** సమాజాభివృద్ధిలో జర్నలిస్టులదే కీలక పాత్ర అని మీరందిస్తున్న సమాచారాన్ని నిరంతరం పరిశీలించి తగు సూచనలు చేయడం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ,

## పలకరింపులు, పరామర్శలు, పనుల పరిశీలన

- మీకు అన్యాయం జరిగితే జవాబుదారీతనం నాది
- ఏ పార్టీ లేదు న్యాయం ధర్మం ఎక్కడ ఉంటే రాజగోపాల్ రెడ్డి అక్కడ ఉంటాడు
- పూర్తిగా అంగవైకల్యం ఉన్న వికలాంగులకు మండలానికి ఒక రిహాబిటేషన్ సెంటర్
- అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ ఇప్పించే బాధ్యత నాది
- తండాల్లో మార్నింగ్ వాక్ లో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, జూలై 24(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండలంలోని డాకు తండా, రాధానగర్ తండా, పోర్లగడ్డ తండాలో ఉదయం మార్నింగ్ వాక్ చేసుకుంటూ తండావాసులు

7లో



## పుట్టపాక అమరుల స్మారకార్థం మెగా రక్తదాన శిబిరం

- ప్రారంభించిన డీసీసీబీ చైర్మన్ కుంభం, ఏసీపీ మధుసూదన్ రెడ్డి.
- రక్తదానం ప్రాణదానంతో సమానం : చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి.

8లో

# అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్..

మన్సూరాబాద్, జూలై 24: బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను ఎల్బీనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.18 లక్షల విలువైన 11 బైకులను స్వాధీనం చేసుకున్నారు. సీఐ వినోద్‌కుమార్ కథనం ప్రకారం.. నల్గొండ జిల్లా, కేతపల్లి మండలం, గుడివాడ గ్రామానికి చెందిన షేక్ అక్రమ్ ప్రస్తుతం నగరంలోని బోడుప్పల్, బొల్లిగూడెం, ఆర్ఎన్ఎస్ కాలనీలో నివాసముంటూ ర్యాపిడో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. బీటెక్ చదువుకున్న షేక్ అక్రమ్ బెంగళూరులో కొన్ని రోజుల పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేశాడు. అనంతరం పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లోనూ విధులు నిర్వహించాడు. ప్రేమ వివాహం చేసుకున్న అక్రమ్ జల్సాలకు అలవాటుపడి అప్పుల పాలయ్యాడు. గతంలో ఖమ్మం రైల్వే పోలీసులు షేక్ అక్రమ్‌ను ఎన్‌డీపీఎస్ డ్రగ్స్ కేసులో అరెస్ట్ చేశాడు. జైలుకు వెళ్లి వచ్చినా అక్రమ్ బుద్ధి మారలేదు. ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడేందుకు బైక్ దొంగతనాలు చేయాలని పథకం వేసుకున్నాడు. తన స్నేహితులైన ఏపీ, కోనసీమ అంబేద్కర్ జిల్లా, అల్లవరం మండలం, కొమరగిరిపట్నంకు చెందిన ఈదిగ దుర్గా గంగాధర్ అలియాస్ దొరబాబు, పశ్చిమ గోదావరి జిల్లా, ఉండ్రవరం మండలం, వెలివెన్ను గ్రామానికి చెందిన ప్రస్తుతం అడ్డగుట్ట సొసైటీ, గాయత్రి మెన్స్ హాస్టల్‌లో ఉండే నీరుకొండ చరణ్‌ను సంప్రదించాడు. షేక్ అక్రమ్, ఈదిగ దుర్గా గంగాధర్‌లు పార్కు చేసిన బైకులను దొంగలించి నీరుకొండ చరణ్‌కు అప్పగిస్తారు. నీరుకొండ చరణ్ వాటిని అమ్మి.. వచ్చిన డబ్బులను ముగ్గురు పంచుకోవాలని ఒప్పందం కుదుర్చుకున్నారు.

# గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జర్నలిజం సమాజహితం కోరాలని జర్నలిస్టుగా పనిచేసేందుకు దక్కిన అవకాశాన్ని ప్రజలకు సేవ చేసేందుకు వినియోగించాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మం జిల్లా నాల్గవ మహాసభలు గురువారం వైరాలోని శబరి గార్డెన్స్లో మంత్రి తుమ్మల జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి -వందలాది మంది జర్నలిస్టులు మహాసభకు తరలి వచ్చారు. జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో తుమ్మల మాట్లాడుతూ 40 ఏళ్ల నా రాజకీయ జీవితంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టు మిత్రులు నాకు అన్ని విధాలా సహాయ సహకారాలను అందించారన్నారు. దేశంలో నాలుగు ప్రధాన వ్యవస్థల్లో మీడియా ఒకటని అన్ని వ్యవస్థలు గాడి తప్పినట్లే మీడియా కూడా గాడి తప్పిందని నిబద్ధతతో పని చేసి తిరిగి వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని ఆయన సూచించారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి గతంలో కృషి చేశానని లిమరో మారు సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత మంత్రులతో మాట్లాడతానని అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి - తీసుకెళ్తానన్నారు. ఐజెయు జర్నలిస్టు పక్షాన నిలబడి మరింత బలపడాలని తుమ్మల ఆకాంక్షించారు.

**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి:మంత్రి పొంగులేటి**

జర్నలిస్టులు నేను అధికారంలో ఉన్నా లేకపోయినా నేను రాజకీయాల్లోకి వచ్చిన దగ్గర నుంచి వెన్నంటి నిలిచారని వారి సమస్యలా -పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. -టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా జర్నలిస్టులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల అక్రిడేషన్లు, హెల్త్ కార్డులకు సంబంధించి అతి త్వరలో పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. రెండు మూడు రోజుల్లో జర్నలిస్టు సంఘాలతో కూర్చుని అక్రిడేషన్లకు సంబంధించి విధి విధానాలు - రూపొందిస్తామని ఆయన తెలిపారు. అక్రిడేషన్ల సమస్య పరిష్కారమైతే హెల్త్ కార్డుల సమస్య కూడా పరిష్కారమవుతుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు. సమాజాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న జర్నలిస్టుల పక్షాన ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఇందుకు సంబంధించి ఇందిరమ్మ ప్రభుత్వానికి మరో ఆలోచన లేదన్నారు. గతంలో జర్నలిస్టులు నిర్బంధాలను ఎదుర్కొన్నారని అనేక ఇబ్బందులు పడ్డారని కానీ ఈ ప్రభుత్వంలో నిర్భయంగా వార్తలు రాసే స్వేచ్ఛను కల్పిస్తున్నామన్నారు. జర్నలిస్టు ఇండ్ల స్థలాలు ఎటువంటి సమస్య లేకుండా పంపిణీ చేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు జరుగుతుందని పొంగులేటి తెలిపారు. జర్నలిస్టుల హక్కులకు ఎవరు భంగం కలిగించినా సహించబోమని ఆయన స్పష్టంచేశారు.

**హక్కులు, సంక్షేమం కోసం పోరాటం : విరాహత్ అలీ, రాంనారాయణ**

జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం ఐజెయు పోరాడుతుందని రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ లు తెలిపారు. రాష్ట్రంలో అతిపెద్ద జర్నలిస్టు సంఘంగా కొనసాగుతున్న టియుడబ్ల్యూజె (ఐజెయు) అనేక హక్కులు సాధించిందని భవిష్యత్తులో మరిన్ని హక్కులు సాధించేందుకు పోరాడుతుందన్నారు. పాలకులు ఎవరైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చూపడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారనీ ఆవేదన వెలుబుచ్చారు. ఈ మహాసభల్లో వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రశేషు, మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్వనేని వెంకట్రావు, సామినేని కృష్ణ మురారి, జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, ఆహ్వాన సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కొత్త వెంకటేశ్వరరావు, ఏపూరి రాజారావు, ఖమ్మం జిల్లాకు చెందిన యూనియన్ నాయకులు మైసా పాపారావు, నలజాల వెంకట్రావు, కనకం సైదులు, భూపాల్, మహేందర్, నారాయణ, శివానంద, సత్యనారాయణ, తాళ్లూరి మురళి కృష్ణ, పురుషోత్తం, శ్రీనివాస్, జనార్దనా చారి, కృష్ణార్జున్ పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండల కేంద్రాల్లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేకులు కట్ చేసి, టపాకాయలతో పుట్టినరోజు వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. కడ్తల్, ఆమనగల్లు, తలకొండపల్లి మండలంలో వివిధ గ్రామాలాలలో కేక్ కట్ చేసి కేటీఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రంలో యువతకు ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత కేటీఆర్ కు దక్కుతుందని అన్నారు.యువతకు కేటీఆర్ ఆదర్శప్రాయుడని కొనియాడారు.ఆయా కార్యక్రమాల్లో కడ్తాల్, ఆమనగల్, తలకొండపల్లి మండల నాయకులు, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పిటిసి నరసింహ, మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, సర్పంచి లలిత జ్యోతి, చంద్రశేఖర్ రెడ్డి, డిసిసి డైరెక్టర్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, మాజీ సర్పంచ్ లక్ష్మి నర్సింహారెడ్డి, లచ్చి రామ్ నాయక్, జోగు వీరయ్య, పుట్టారామిరెడ్డి, పత్యానాయక్, శ్రీను నాయక్, పంతునాయక్, శంకర్ నాయక్, కొమ్మగోని వెంకటయ్య గౌడ్, నిరంజన్, సతీష్, ఆనంద్, సైదులు, కొమ్ము ప్రసాద్, శివ కుమార్, అశోక్, భీమయ్య గౌడ్, శేఖర్, నాగులు నాయక్ ఖలీల్ జోగయ్య, వివిధ గ్రామాల నాయకులు, తదితరులు ఉన్నారు.





## గుండాల మండలంలో ఫర్టిలైజర్ షాపుల తనిఖీ ఎంపీడీవో దేవేందర్ రావు

**గుండాల క్రైమ్ మిర్రర్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక గుండాల మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి దేవేందర్ రావు తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం రైతులకు మందులను సరఫరా చేయాలని అన్నారు. గోదాములలో ఏ ఫర్టిలైజర్ బస్తాలు ఉన్నాయని పరిశీలించారు. పురుగు మందుల యొక్క ఎక్స్పైరీ డేట్ లను పరిశీలించి రైతులకు నాణ్యమైన రేట్లు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు క్రాంతి, సోమప్ప మహాలక్ష్మి ఫర్టిలైజర్ షాపు యజమానులు మహేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపల్ పరిధిలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపుమేరకు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను స్థానిక కనకదుర్గ సెంటర్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో చేపూర్ రవీందర్, చిట్యాల మున్సిప ల్ వైస్ చైర్మన్ కూరేల లింగస్వామి, కోనేటి ఎల్లయ్య, ఆగు అశోక్, ఆవుల ఆనంద్, జిట్ట శేఖర్, బలుగూరి సైదులు, కునూరు శంకర్, గౌస్, పాల నవీన్, తదితరులు పాల్గొన్నారు



# కార్పొరేట్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కిట్ కార్పొరేట్స్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ పిలుపు**

**బీబీనగర్, జూలై 24(క్రైమ్ మిర్రర్):** నాడు దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా నినాదంతో జరిగిన పోరాట స్ఫూర్తితో నేడు మోడీ ప్రభుత్వ అనుకూలమైన కార్పొరేట్స్ కు వ్యతిరేకంగా ఆగస్టు నెలంత దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కిట్ కార్పొరేట్స్ కార్యక్రమంలో పేదలు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పిలుపునిచ్చారు. గురువారం బీబీనగర్ మండల కేంద్రంలోని పి.ఆర్.జి ఫంక్షన్ హాల్ లో జరుగుచున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలకు ముఖ్యఅతిథిగా బి.వెంకట్ పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం చాలా దారుణంగా కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవసాయ రంగంలో మార్పులు తెచ్చి దేశ సంపదను వారికి దోచిపెట్టే విధంగా కీలకమైన వ్యవసాయ రంగాన్ని కాజేయడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలు, పేదలు సంపదను దోచుకుంటున్న కార్పొరేట్లను తరిమికొట్టి, వ్యవసాయ రంగాన్ని కాపాడుకొని, గ్రామీణ పేదలను రక్షించుకుందామని వారు పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం బహుళ జాతి కంపెనీలకు తలోగ్గి మన వ్యవసాయాన్ని దివాళి తీహించాలనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అమెరికా ట్రంప్ ప్రభుత్వానికి బార్లు తెరిచి వారి యొక్క వ్యవసాయ ఉత్పత్తులను మన దేశంలో ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు మనదేశంలోకి వస్తే ఇక్కడ మన రైతులు పండించే గోధుమలు, మొక్కజొన్న ఇతర వ్యవసాయ ఉత్పత్తులను కొని నాధుడు ఉండడని దీనివలన మన ఆహార భద్రతకే ముప్పు ఏర్పడే పరిస్థితి ఉందని అన్నారు దీనిని ప్రజలందరూ తిప్పి కొట్టాలని సూచించారు. మరోపక్క ఆహార భద్రతలో భాగంగా ఇప్పుడు ఇస్తున్న సరుకులను ఇవ్వకుండా నగదు బదిలీని చేయాలని చూస్తున్నాడని దీని ద్వారా అంబానీ అదాని ఆస్తులను మరింత పెంచడానికి మోడీ ప్రయత్నాలు కొనసాగిస్తున్నడని విమర్శించారు. దేశంలో 25 కోట్ల ఫుడ్ కార్డులు, 85 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారని వీరందరికీ వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ శక్తులు వస్తే నష్టం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రైతులు, కౌల్ రైతులు దానిమీద ఆధారపడి




జీవిస్తున్న వ్యవసాయ కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. దేశంలో మోడీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూడా ఎత్తివేయడానికి కుట్రలు చేస్తున్నారని కొలతల ద్వారా కూలీలకు డబ్బులు చెల్లిస్తున్న మోడీ ప్రభుత్వం ఎందుకు రోజుకు రెండుసార్లు పని ప్రదేశంలో కూలీలను ఫోటో తీయాలని విధానాన్ని ప్రవేశపెట్టారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆ విధానాన్ని రద్దుచేసి సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఐక్య ఉద్యమాలు చేపడతామని అందుకు అన్ని వర్గాల ప్రజలు ప్రజా సంఘాలు కలిసి రావాలని వెంకట్ పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు రాష్ట్ర ఆఫీస్ బెరర్స్ బుర్రి ప్రసాద్, బొప్పని పద్మ, నారీ ఐలయ్య, పొన్నం వెంకటేశ్వరరావు, కొండమడుగు నర్సింహ, ములకలపల్లి రాములు, జగన్, జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిరుపంగి స్వామి, కూకుట్ల చొక్కాకుమారి, పల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులుగాడి శ్రీనివాస్, కొండాపురం యాదగిరి, దొడ్డి బిక్షపతి నాయకులు ఎరుకల బిక్షపతి, మేకల బాబు, ఓవల్దాస్ సతీష్, సతీష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు**

**పెబ్బేరు జూలై24 .క్రైమ్ మిర్రర్:** పెబ్బేరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి .శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలోని వ్యాక్సిన్ నిల్వలు, పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు.ఆసుపత్రి పరిధిలో గర్భిణుల వివరాల నమోదు,ఓపీ తదితర విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ... ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవటంతో పాటు సిబ్బంది కూడా తప్పని సరిగా హాజరు కావాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసిబ్బంది దీర్ఘకాలిక పేషంట్లకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయాలని,సిబ్బంది తీసుకొవాల్సిన పలు విషయాలపై సూచనలు సలహాలు చేశారు. సీజనల్ వ్యాధులపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకొని సరైన వైద్యం అందించాలని సిబ్బందికి తెలియజేశారు. ఆరోగ్య కేంద్రంలోని కొత్తగా నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలించారు.ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు.ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా స్టాక్ పూర్తికాక ముందే ఇండెంట్ చేసి మందులను తెప్పించుకోవాలన్నారు. గర్భిణీల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. ఆస్పత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.ప్రవళిక,పల్లెదవ ఖాణ డాక్టర్ సుధారాణి, హెల్త్ సూపర్వైజర్ లీలమ్మ,స్వరూప రాణి,హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్,డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్,ఫార్మసిస్ట్ కుమారి,స్టాఫ్ నర్సింగ్ కృష్ణ,ల్యాబ్ టెక్నీషియన్ విక్టర్ రాజు,ఏఎన్ఎం వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు





# సౌమ్య విద్యామందిర్‌లో గోరింటాకు వేడుకలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఆషాడ మాసం ముగింపు సందర్భంగా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో గురువారం గోరింటాకు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు గౌరీదేవి పూజతో పాటు మైదాకు చెట్టు, రోలుకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సహజసిద్ధమైన గోరింటాకు ఆకులను రోట్లో వేసి మెత్తగా నూరి పాటలు పాడుతూ ఒకరి చేతులకు మరొకరు విభిన్న ఆకృతులలో గోరింటాకును అలంకరించుకొని సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ మాట్లాడుతూ గౌరీదేవికి ప్రీతిపాత్రమైన గోరింటాకును ఈ నెలలో ఒక్కసారైనా పెట్టుకోవడం సనాతన ధర్మంలో ఆచారంగా వస్తుందన్నారు. గోరింటాకు చేతులకు అలంకరించుకుంటే అందంగా కనిపించడంతో పాటు ఆరోగ్యంగా కూడా ఉంటామని చెప్పారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల మధ్య అనుబంధం మరింత పెరుగుతుందని తెలిపారు. గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, బెల్లంకొండ రాజేశ్వరి, సూరోజు హర్షిణి, మునుకుంట్ల వేణు, కోనేటి యాదగిరి, పొలిమేర మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుండాల మండలలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జన్మదిన వేడుకలను గుండాల మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య మండల పార్టీ అధ్యక్షులు ఎండి ఖలీల్ కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మందాడి రామకృష్ణారెడ్డి యూత్ అధ్యక్షులు అట్ల రంజిత్ రెడ్డి విద్యార్థి నాయకులు కొమ్మ గళ్ళ దయాకర్,గిరికత్తుల శ్రీనివాస్,మాదరబోయిన రామ్మల్లు, రమేష్ ,రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు





## అంగరంగ వైభవంగా చౌడేశ్వరి దేవి జన్మదిన వేడుకలు

**పెబ్బేరు జూలై24 క్రైమ్ మిర్రర్:** పెబ్బేరు మండలంలో ఆషాడం అమావాస్య గురువారం పెబ్బేరు పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ పెద్ద చౌడమ్మ ఆలయంలో మేకల ఎల్లస్వామి భారతమ్మ దంపతులతో అమ్మవారి జన్మదిన సందర్భంగా. పాలాభిషేకం కుంకుమార్చన. ప్రత్యేక పూజలు నిర్వహించారు మరియు పిజెపి క్యాంప్ దగ్గర వెలసిన శ్రీశ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి,సూగురు గ్రామంలోని చౌడేశ్వరి దేవి ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం, అలంకరణ, కుంకుమార్చన, బోనం అలంకరణ, పల్లకి సేవ, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది.తిరుమల తిరుపతి దేవస్థానం నుండి కుంకుమ కంకణాలు చౌడేశ్వరి దేవి ఆలయం దగ్గర భక్తులకు ఇవ్వడం జరిగింది.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చనలో మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.సాయంత్రం అమ్మవారి ఊరేగింపులో భాగంగా భజన మహిళల కోలాటం విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన భక్తులకు తోగుట వీర క్షత్రియ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూగురు గ్రామ క్షత్రియ సంఘం పెబ్బేరు పెద్ద చౌడమ్మ ఆలయ కమిటీ సభ్యులు. పిజెపి క్యాంప్ చౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## అన్నదానం మహా పుణ్యకార్యం: నరసింహారావు

**కోదాడ జులై 24 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: సృష్టిలో అన్నదానం మహా పుణ్యకార్యమని నల్లబండగూడెం సాయి మందిర ట్రస్ట్ చైర్మన్ నల్లపాటి నరసింహారావు అన్నారు గురువారం సాయి మందిరములో కోదాడ పట్టణ ప్రముఖ పారిశ్రామికవేత్త గంటా సత్యనారాయణ భారతి దంపతులు సహకారంతో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు గురువారం కావడంతో మందిరములో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు హారతి సమర్పించారు ఈ సందర్భంగా దాత సత్యనారాయణ మాట్లాడుతూ సాయి మందిరంలో అన్నదాన పుణ్యకార్యం చేయటం చాలా సంతోషంగా ఉందని సాయిబాబా నాకిచ్చిన ఈ అవకాశానికి బాబాకు రుణపడి ఉంటానని తెలిపారు అలాగే అన్నదాన కార్యక్రమాన్ని మందిరంలో నిర్వహించటానికి అనుమతి ఇచ్చిన సాయి మందిర చైర్మన్ కు ఆలయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో నిర్వాహకుల కుటుంబ సభ్యులు, ముంద్రా రంగారావు, ఏదులాపురం శ్రీనివాసరావు, ముంద్రా నరసింహారావు, అలసకాని శరభయ్య, రామారావు, కొల్లూరు శేషు, దేవాలయ ప్రధాన అర్చకులు సాయి శర్మ ,పురోహితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



# రైతులకి మెరుగైన సేవలు అందించాలి

- భూ భారతి అర్జీలను క్షేత్ర స్థాయి లో పరిశీలించాలి
- విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మహిళా సంఘాలు నిర్వహించే ఎరువుల దుకాణాల ద్వారా రైతులకి మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.గురువారం మండలకేంద్రం లోని మహిళా రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ వారి పెర్టిలైజర్ దుకాణం,తహసీల్దార్ కార్యాలయం, జడ్పీ హెచ్ ఎస్ లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ యూరియా, దుక్కి మందులు స్టాక్ వివరాలు అడగగా 413 బస్తాలు యూరియా, 156 దుక్కి కట్టలు ఉన్నాయని నిర్వాహకులు శైలజ తెలిపారు.చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బాణాల వెంకటరమణ ని మీకు ఎంత పొలం ఉంది ఎన్ని దుక్కి కట్టలు, యూరియా కట్టలు తీసుకున్నారు అని అడిగినారు. అలాగే స్టాక్ పరిశీలించి గోడల చుట్టూ ఒక అడుగూ వదిలేసి,కింద వరిపొట్టు పోసి మందు కట్టలు స్టాక్ చేసుకోవాలని తెలిపారు.యూరియా రవాణా చార్జీలు భారంగా ఉన్నాయని నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.అక్కడే ఉన్న రైతులతో మాట్లాడినారు.నూతనకల్ తహసీల్దార్ కార్యాలయం లో అధికారులతో జిల్లా కలెక్టర్ భూ భారతి ఆర్జిలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ని బృందాలు క్షేత్ర స్థాయి లో ఆర్జిలను పరిశీలిస్తున్నారని అడిగారు. రెండు బృందాలు క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తున్నామని,రెవిన్యూ సదస్సులలో 2587 అర్జీలు వచ్చాయని, 517 అర్జీలకి నోటీసులు




జారీ చేశామని తహసీల్దార్ కలెక్టర్ కి వివరించారు.కార్యాలయానికి వచ్చిన లింగంపల్లి, పెద్ద నెమల రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి నూతనకల్ మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ ఎస్ , ఎంపిపిస్ లను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకి కొరకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనం పరిశీలించారు. తదుపరి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ మెను అమలు చేస్తున్నారా, బుక్స్ ఇచ్చారా, ఉపాధ్యాయులు అర్థం అయ్యేలా భోదిస్తున్నారా, అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకి చేరుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో డిఆర్ డిఎ పిడి వివి అప్పారావు, డిపిఓ నారాయణ రెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపిడిఓ సునీత,ఎ ఓ మురళి,డి టి వంశీ రాజు, ఏపీఎం రమణాకర్, సీనియర్ అసిస్టెంట్ రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి రాగి చలమయ్య,ఉపాధ్యాయులు మోతిలాల్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# బోర్ వెల్ రీఛార్జ్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాలు పెంపు

- వనాలు వృక్షాలు అయ్యేలా కాపాడుకోవాలి

**నూతనకల్( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని గుండ్లసింగారం కేజీబివి, ఎంపిపిస్, అంగన్వాడీ కేంద్రాలను గురువారం కలెక్టర్ తేజ నందలాల్ పవర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్బంగా వర్షం ద్వారా వచ్చిన నీరుని బోర్ వెల్ వద్ద చుట్టూగోడ నిర్మించి గుంటలో 20 ఎం ఎం, 40 ఎం ఎం, 60 ఎం ఎం కంకర నింపి, ఇసుక పరిచి బోర్ కేసింగ్ పైప్ కి రంధ్రాలు పెట్టి చుట్టూ మెష్ జతపర్చటంతో వర్షపు నీరు శుద్ది అయి బోర్ లోకి వెళ్తుందని దీనితో బోర్ లో నీరు ఎక్కువ మొత్తంలో లభ్యం అవుతాయని టిఎ కలెక్టర్ కి వివరించారు. 10 వ తరగతి లో జరుగుతున్న మ్యాథ్స్ క్లాస్ కి వెళ్ళి విద్యార్థులను మోడ్,మీన్, మీడియన్, లపై ప్రశ్నలు అడగగా విద్యార్థులు సమాధానాలు చెప్పగా సంతృప్తి వ్యక్తం చేశారు.మ్యాథ్స్ ఎక్కువ ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులకి సూచించారు.పాత బుక్స్, సామాగ్రి జాగ్రత్తగా భద్ర పర్చాలని సూచించారు.విద్యార్థులకి ఏర్పాటు చేసిన మధ్యాహ్నం భోజనము, వంట గది లోని సామాగ్రి పరిశీలించారు. పాఠశాలలో ఉన్న చెత్త, కూరగాయల ద్వారా కంపోస్ట్ ఎరువు తయారు చేసి మొక్కలకి వేయాలని తెలిపారు. అలాగే పాఠశాల శుభ్రం చేసి ట్రాక్టర్ ద్వారా చెత్త తరలించాలని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి చలమయ్యకు అదెశించారు.అలాగే కంప్యూటర్ ఆపరేటర్ కావాలని ఎస్ ఓ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. కేజీబివి ఆవరణలో పూల మొక్కలు వేయాలని అన్నారు. ఆర్ ఓ ప్లాంట్ ని వారానికి ఒక్కసారి క్లోరినేషన్ చేసి శుభ్రం చేయాలని అన్నారు. పాఠశాల లో నిర్మిస్తున్న రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాన్ని పరిశీలించారు. తదుపరి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం లను కలెక్టర్ సందర్శించారు. పిల్లలను పేర్లు అలాగే బొమ్మలు చూపెట్టి వాటి పేర్లు అడిగి తెలుసుకున్నారు.పిల్లలు బాగా ఆక్టివ్ గా ఉన్నారని కితాబుపలికారు.అలాగే బాలింతలు, గర్భిణీల వివరాలు అలాగే ఎస్ ఏ ఎం, ఎం ఎ ఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు.తదుపరి వన మహోత్సవం లో భాగంగా ఎర్రపహడ్ వద్ద మహబూబాబాద్ జాతీయ రహదారి పై జిల్లా కలెక్టర్ మొక్కలు నాటినారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత అని మొక్కలు నాటటంతో పాటు వాటిని వృక్షాలు అయ్యేలా కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో డిఆర్ డిఎ పిడి వివి అప్పారావు, డిపిఓ నారాయణ రెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ సునీత,కేజిబివి ఎస్ ఓ మాధవి, ఎం పి ఎస్ హెడ్ మాస్టర్ కృష్ణవేణి కార్యదర్సులు చలమయ్య,సత్యావతి, టి ఎ సంపూర్ణ,అంగన్వాడీ టీచర్ సంధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# సైబర్ క్రైమ్ నేరాలే పెద్ద సమస్య: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





**క్రైమ్ మిర్రర్, పెద్దపల్లి జులై 24:** శాంతి భద్రతల, నేరాల నియంత్రణ విషయంలో పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో అనుభవం, నిబద్ధత, క్రమశిక్షణ తో పనిచేయాలి అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్. పోలీస్ అధికారులకు సూచించారు. నేరా సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈరోజు కమిషనరేట్ కార్యాలయములో అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జిషీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గత ఆరు నెలల కాలంలో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది ఒక పెద్ద సమస్య. సైబర్ క్రైమ్స్ పై శ్రద్ధ పెట్టాలి. ప్రజలు అవగాహన పరుస్తూ పోలీస్ అధికారులు సైబర్ క్రైమ్స్ పై అవగాహన ఉండి నేరాల నివారణకు, దర్యాప్తు కు సిద్ధంగా ఉండాలి. ఇతర కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్ధతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని, అనవసరమైన ఇష్యూ లలో ఎవ్వరిని పోలీస్ స్టేషన్ కు పిలిపించకూడదు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు తప్పక వీడియోగ్రాఫి తప్పక చేపించాలి. ఈ సాక్ష్యంలో వీడియో, ఫోటో గ్రాఫి అప్లోడ్ చేయాలి. అప్పుడు అవి నేరా దర్యాప్తు మరియు నిందితుల పై నేరా నిరూపణ లో బలమైన సాక్ష్యం అవుతుంది దానిని మార్చే అవకాశం ఎవ్వరికి ఉండదు అన్నారు. గతం లో నమోదైన పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేస్తే నేరాల నియంత్రణ, ప్రజల తో మంచి సత్సంబంధాలు పెరుగుతాయి, ప్రజలకు అందుబాటులో ఉంటూ విషబుల్ గా ఉంటాం, ఆ ప్రాంతం లో ఉన్న సమస్యలు తెలుస్తాయి. కొత్త విషయాలు తెలుస్తాయి, సమస్యలు ముందే తెలిస్తే నేరం జరగకుండా, సమస్య పెద్దగా అవ్వకుండా ముందస్తు చర్యలు చేయవచ్చు. రానున్న పంచాయితీ ఎన్నికలను దృష్టిలో వుంచుకోని స్టేషన్ అధికారులు తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి తగు సమాచారాన్ని సేకరించాలి. ప్రతి గ్రామం లో తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చూడాలి. ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్క గ్రామం, కాలని, ముఖ్య ప్రదేశాలు, సమస్యత్మకంగా ఉన్న గ్రామలు, వ్యక్తుల, ప్రజాప్రతినిధులు, జనాభా, అన్ని వివరాలు అందరికి తెలిసి ఉండాలి. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ సీనియర్ పోలీస్ అధికారులు, సిబ్బంది అనుభవాలాను తెలుసుకోవడం, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ను మెరుగు పరుచుకోవడం, ఏదైనా సమస్య సమయంలో ఎలా ప్రవర్తించాలి, ఎలా కంట్రోల్ చేయాలి నూతన అధికారులకు, సిబ్బంది శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహిరంచాలని, దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, నేరాల నియంత్రణ కు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని సూచించారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా, సేవించడంపై నిఘా, నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు. పోలీస్ శాఖకు, రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రతిష్ట కు భంగం కలిగించే విధంగా విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ అధికారుల పనితీరుపైనే రామగుండము పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు ఆధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ .భాస్కర్ ఐపిఎస్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, కమీషనరేట్ పరిది ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు, సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్టెక్టర్ లు, సిసి హరీష్ పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా నూతనకల్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. ఈనాటి కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్నా మల్లయ్య యాదవ్,చూడి లింగారెడ్డి,గాడిదల లింగరాజు, బిక్కి బుచ్చయ్య, కోచర్ల బాబురావు, మొగుళ్ల వెంకన్న, రేసు వెంకటేశ్వర్లు,బత్తుల విద్యాసాగర్, మధు, ,కనకటి మహేష్, మహేశ్వరం మల్లికార్జున్, వీరు యాదవ్, యాదగిరి, పాండు మల్లయ్య,దేశపంగు మదు, సత్తిరెడ్డి, సతీష్ సాయి, మహేష్ విజయ్ యాకుబ్ చారి, సురేందర్ వెంకటాచారి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి

**క్రైమ్ మిర్రర్, పెద్దపల్లి జూలై 24:** జిల్లాలోని కమాన్ పూర్ మండలంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ( %ఖూాజ%) కమాన్ పూర్ ఆధ్వర్యంలో , పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ,ముఖ్యంగా అన్ని క్యాడర్ల బదిలీలు మరియు పదోన్నతుల షెడ్యూల్ తక్షణమే విడుదల చేయాలని, జిహెచ్ఎం ,స్కూల్ అసిస్టెంట్, పిఎస్ హెచ్ఎం ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని ,జీవో నెంబర్ 25 ను సవరించాలని ,ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని, 40 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని ,అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ,రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల చేయాలని, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కు ఏకీకృత సర్వీస్ నిబంధనలు రూపొందించి ,డిఇఓ, డిప్యూటీ ఈవో, యంఈఓ, డైట్, బిఎడ్ కళాశాల అధ్యాపకుల ఖాళీలలో శాశ్వత నియామకాలు చేపట్టాలని, పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని ,తేదీ 01.07.2023 నుండి అమలు చేయాలని ,సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీవితాన్ని వెంటనే చెల్లించాలని మొదలగు సమస్యల పరిష్కారం కొరకు శ్రీయుత గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాలని ,స్థానిక కమాన్ పూర్ మండల తహసిల్దార్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూఎస్పిసి స్టీరింగ్ కమిటీ నాయకులు సదయ్య , కె.రాజు , వి.మల్లేశ్వర్ రావు, జి రమేష్, యస్.నంబయ్య, శంకర్, భరత్ కుమార్ పాల్గొన్నారు.






## ఈనెల 27న మంథని ఆర్టీసీ డిపో నుండి టూర్ ప్యాకేజీ

డి ఎం శ్రావణ్ కుమార్

**క్రైమ్ మిర్రర్, పెద్దపల్లి జూలై 24:** మంథని ఆర్టీసీ డిపో నుండి 1) మేడారం సమ్మక్క సారక్క టెంపుల్ 2) మల్లూరు లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ 3) లక్నవరం 4) రామప్ప దర్శనానికి సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు మంథని డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు .ఈ బస్సు ఈనెల 27 న ఉదయం 6 గంటలకు మంథని నుండి బయలుదేరి మేడారం దర్శనం చేరుకొని అక్కడ దర్శనానంతరం మల్లూరు లక్ష్మీనరసింహస్వామి బయలుదేరుతుందని అన్నారు.అక్కడి నుండి నేరుగా లక్నవరం, రామప్ప టెంపుల్ దర్శించుకుని అదే రోజు రాత్రి 8 గంటల వరకు మంథని కి చేరుకుంటుందని తెలిపారు.ఈ ప్రయాణానికి బస్ చార్జీలు పెద్దలకు రూ.800, పిల్లలకు రూ. 500 గా నిర్ణయించినట్లు డిపో మేనేజర్ పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బస్సు బుకింగ్ వివరాల కొరకు 9959225923, 9948671514 నెంబర్ లో సంప్రదించగలన్నారు.( టికెట్స్ బుకింగ్ కొరకు ఫోన్ పే, గూగుల్ పే సౌకర్యం కూడా ఉంది

## పెద్దపల్లి ఏసీపీని పరామర్శించిన పెద్దపల్లి జిల్లా రిపోర్టర్ మంథని రఘు

**క్రైమ్ మిర్రర్, పెద్దపల్లి జూలై 24:** పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ తండ్రి గజ్జి ఐలయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా, వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పెద్దపెల్లి జిల్లా రిపోర్టర్ మంథని రఘువీర ప్రసాద్ ఈ సందర్భంగా ఏసిపి గజ్జి కృష్ణ తన తండ్రి అయిన గజ్జి ఐలయ్య సింగరేణి సంస్థలో 35 సంవత్సరాల సర్వీసును పూర్తి చేశారని రిటైర్డ్ అయ్యి 25 సంవత్సరాలు అవుతుందని ఇంతవరకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని అలాంటిది అనుకోకుండా రోడ్డు ప్రమాదంలో తన తండ్రి మరణించిన విషయం తనని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని చెప్పుకొచ్చారు.




# గంజాయి కేసులో ఇద్దరికి 5 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా

**క్రైమ్ మిర్రర్, పెద్దపల్లి జూలై 24:** రామగుండం పోలీస్ కమిషనరేట్ గోదావరిఖని 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2017లో చోటు చేసుకున్న గంజాయి రవాణా కేసులో నిందితులు ప్రసంజిత్ రాయ్, కమలేష్ గోల్డర్ లకు జిల్లా జడ్జి కోర్టు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు ఒక్కొక్కరికి రూ.10,000 జరిమానా విధించింది. అప్పట్లో %=ఐజ% బస్టాండ్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరిని తనిఖీ చేయగా, వారి వద్ద నుండి మొత్తం 10 కిలోల గంజాయి లభ్యమైంది. వారు ఒడిశాలో గుర్తు తెలియని వ్యక్తి నుండి గంజాయి కొనుగోలు చేసినట్లు విచారణలో తేలింది. ఈ కేసులో అప్పటి ఇన్స్పెక్టర్ జి.కృష్ణ %ఖీ×=% నమోదు చేసి, నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు. అనంతరం కేసును పూర్తిగా విచారించి చార్జిషీట్ దాఖలు చేయగా, జిల్లా జడ్జి గౌరవ శ్రీ. కె. సునీత గారు నిందితులపై అభియోగాలు రుజువయ్యాయని తేల్చి శిక్ష ఖరారు చేశారు. కేసు నెరవేర్చడంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాదం రమేష్ కీలకపాత్ర పోషించారని, ఆయన సమర్థంగా వాదనలు వినిపించి సాక్షులను ప్రవేశపెట్టి నేరాన్ని రుజువు చేశారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ కేసులో సాక్షుల సమన్వయం, ఆధారాల సమర్పణకు డిసిపి పి. కరుణాకర్, ఏసీపీ ఎం.రమేష్, ఇన్స్పెక్టర్ ఏ. ఇంద్రసేనారెడ్డి, కోర్ట్ కానిస్టేబుల్ అరుగొండ సతీశ్ కుమార్, %జమీ% హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు సహకరించారు. వీరందరికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ గారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ తీర్పు ద్వారా మాదకద్రవ్యాల వ్యాపారానికి గట్టి హెచ్చరిక వెలువడిందని, ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని స్పష్టం చేశారు.

# పలకరింపులు, పరామర్శలు, పనుల పరిశీలన





ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ... ప్రధానంగా తండాలలో నెలకొని ఉన్న భూ సమస్యలు, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, దశబ్దాలుగా పెండింగ్ లో ఉన్న పింఛన్లు, రోడ్ నెట్వర్క్ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు తండావాసులు..అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత నాదని, గిరిజన తండాల్లో రోడ్డు సమస్య తీవ్రంగా ఉందని త్వరలోనే అన్ని తండాలకు లింకు రోడ్లను ఏర్పాటు చేయిస్తానన్నారు..కొడుకులకు చిన్న ప్రభుత్వ ఉద్యోగం ఉంటే గత ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వలేదు. ఈ ప్రభుత్వంతో మాట్లాడి ప్రభుత్వ ఉద్యోగం ఉన్న తల్లిదండ్రులకు పెన్షన్లు ఇచ్చే విధంగా సీఎంతో మాట్లాడతానన్నారు.. పూర్తిగా అంగవైకల్యం ఉన్న వికలాంగులకు మండలానికి ఒక రిహాబిడేషన్ సెంటర్ ను ప్రభుత్వంతోనైన లేదా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా నైనా త్వరలోనే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రమోద్ కుమార్, ఎంపీ ఓ నరసింహారావు, ఎస్సై జగన్, మండల పార్టీ అధ్యక్షులు కరెంటోత్ శ్రీనివాస్ నాయక్, మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, వాంకుటోత్ బుజ్జి నాయక్, మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్, దోనూరు జైపాల్ రెడ్డి, కత్తుల లక్ష్మయ్య, బిక్షపతి నాయక్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిట్యాలలో పవన్ కళ్యాణ్ అభిమానుల హంగామా


**చిట్యాల క్రైమ్ మిర్రర్:** జనసేన అధినేత, ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హీరోగా హర హర వీరమల్లు చిత్రం ప్రపంచవ్యాప్తంగా గురువారం విడుదలైన సందర్భంగా, చిట్యాల మండల కేంద్రంలోని సృజన థియేటర్ వద్ద పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన కార్యకర్తలు, పెద్ద ఎత్తున బాణసంచా కాల్చుతూ, బ్యాండ్ వాయిద్యాలు వాయిస్తూ, సినిమా థియేటర్ వద్ద గురువారం తెల్లవారుజామున నుండి సాయంత్రం వరకు హంగామా చేశారు.ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు జిట్ట రమేష్ ,జిట్ట శేఖర్, బొప్పన లవ కుమార్, ఊషిరాం, శ్రవణ్ కుమార్, రవి, గణేష్, అరుణ్, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మీర్పేట్ లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీర్పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మీర్పేట్ లోని జూనియర్ కళాశాల, ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు నోటుబుక్కులు, డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కామేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆయన పోషించిన పాత్ర మరవలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు లక్ష్మీ నరసింహ రెడ్డి, జనరల్ సెక్రటరీ శీను నాయక్, మహిళా అధ్యక్షురాలు సునీత, విజయలక్ష్మి, సీనియర్ నాయకులు సిద్దాల బీరప్ప, దీప్‌లాల్ చౌహన్, సుదర్శన్ రెడ్డి, నరసింహారెడ్డి, చారి, దయానంద్ ముదిరాజ్, శేఖర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్, గోపి యాదవ్, పంతంగి మాధవి, శేఖర్ రెడ్డి, బిందు, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## మునుగోడు తహశీల్దార్ కు ఉపాధ్యాయుల వినతి పత్రం అందజేత

**అర్హతలేని డీఈఓ లను వెంటనే తొలగించాలి**

మునుగోడు (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి): యు ఎస్ పి సి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యములో జరిగే మూడు దశల పోరాట కార్యక్రమాల్లో మొదటి దశ కార్యక్రమములో బాగంగా గురువారం మునుగోడు మండల స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యములో మునుగోడు తహశీల్దార్ నరేష్ కు వినతి పత్రం అందజేశారు..జిల్లా నాయకులు కే రత్నయ్య, గేర నరసింహ పాల్గొని మాట్లాడారు.తహశీల్దార్ ల ద్వారా సీఎం కు వినతి పత్రాలు సమర్పించామన్నారు..అర్హతలేని డీ ఈ ఓ లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు..ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీ షెడ్యూలు ను తక్షణమే విడుదల చేయాలని ఈ నెల ఆఖరులోగా ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలన్నారు.మండల స్టీరింగ్ కమిటీ నాయకులు,కల్లూరు స్వామి పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**




భద్రాద్రి కొత్తగూడెం జులై 24 భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి అని, అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించండి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వరదలు సంభవించే ప్రాంతాలను గుర్తించి, అక్కడ నివసిస్తున్న ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భారీ వరద ప్రవాహ సమయంలో నదులు, కాలువలు, చెరువులు వంటి జలవనరుల వద్దకి వెళ్లకూడదని, వాటిని దాటేందుకు ప్రయత్నించరాదని స్పష్టం చేశారు. అలాగే రహదారులు, కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్న చోట్ల అధిక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు కలుషితమయ్యే అవకాశాన్ని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం కాపాడుతూ, వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన సూచనలు అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. తాగునీటి సరఫరాలో అంతరాయం రాకుండా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిన సందర్భంలో ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రసవం సమీపించిన గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులు లేదా గర్భిణీల వసతి కేంద్రాలకు తరలించాలని సూచించారు.

# పుట్టపాక అమరుల స్మారకార్థం మెగా రక్తదాన శిబిరం



**సంస్థాన్ నారాయణపురం, జూలై 24(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం: మండలంలోని పుట్టపాక గ్రామంలో పుట్టపాక అమరవీరులు కామ్రేడ్ మర్రి నర్సిరెడ్డి , సుక్క అబ్బయ్య, నడికుడి శంకరయ్య, బచ్చయ్యల 26వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ - డివైఎఫ్ఐ ఆద్వర్యంలో ఎమ్మెన్నార్ ట్రస్ట్ సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. నల్గొండ జిల్లా కేంద్ర ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ సహకారంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో గ్రామానికి చెందిన 58 మంది యువకులు రక్తదానం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి, నల్గొండ డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కుంభం శ్రీనివాసరెడ్డి, మధుసూదన్ రెడ్డిలు మాట్లాడుతూ రక్తదానం అన్ని దానాల్లో కన్నా గొప్పదానం అని అన్నారు, రక్తదానం చేయడం అంటే ఒకరికి ప్రాణం ఇవ్వటంతో సమానమని, ఇటువంటి కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తున్న ఎస్ఎఫ్ఐ - డివైఎఫ్ఐ కమిటీలను , ఎమ్మెన్నార్ ట్రస్ట్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలో అనేక స్వచ్ఛంధ కార్యక్రమాలను, గత ఏడు సంవత్సరాలుగా రక్త దాన శిబిరాలను ఏర్పాటు చేయడం అందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పేదలకు, ఇతర రోడ్డు యాక్సిడెంట్ల వంటి ఆపద సమయంలో అవసరమైన వ్యక్తులకు రక్తం అంద చేయొచ్చు అన్నారు. ఆరోగ్యమైన వ్యక్తులు ప్రతి మూడు నెలలకి ఒకసారి రక్తం ఇవ్వొచ్చు అని, రక్తం ఇచ్చిన వ్యక్తులకు కూడా కొన్ని రోజులలో కొత్త రక్తం వచ్చి ఆరోగ్యంగా ఉంటారు అని అన్నారు. యువకులు విధిగా రక్తదానం అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. గ్రామీణ ప్రాంత యువకులు కూడా రక్తదానానికి ముందుకు రావడం, ప్రతి సంవత్సరం దాదాపు 50 యూనిట్ల కి పైగా అంద చేయడం హర్షించదగ్గ విషయం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రక్తాన్ని నల్గొండ కేంద్ర ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ కు అందచేశారు. రక్తదానం లో పాల్గొన్న యువకులకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ సర్టిఫికెట్స్ ప్రదానం చేసారు. ఈ విషయంలో పుట్టపాక గ్రామ యువత అందరికి ఆదర్శమని వీరు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెన్నార్ ట్రస్ట్ చైర్మన్ మర్రి వసంత నర్సిరెడ్డి, సీనియర్ జర్నలిస్టు మర్రి మహేందర్ రెడ్డి, ట్రస్ట్ కోశాధికారి మర్రి మనోహర్ రెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు దొంతగాని పెద్దులు, అయితరాజు గాలయ్య, పిట్ట రాములు, ఎస్ఎఫ్ఐ - డివైఎఫ్ఐ నాయకులు దొంతగాని అమరెందర్, కొత్త శ్రీకాంత్, గాజుల మహేష్ , బోయినీ మల్లేశ్, జోకు మహేష్, నడికుడి నరసింహ,నాగరాజు, పానుగుల శంకరయ్య,ముంత సాయి, వంగూరి సాయి కిరణ్, సాయి కృష్ణ, కర్నాటి నరేష్, కిరణ్, శ్రవణ్, ఐతరాజు లింగస్వామి, ముంత శ్రీశైలం, పంకర్ల వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో రేవెల్లి గ్రామానికి ఆదర్శ పాఠశాల బస్సు

**గత ప్రభుత్వ హాయంలో ఇబ్బంది పడ్డ ఆదర్శ పాఠశాల విద్యార్థులు**

**యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లల అఖిల్**




**చొప్పదండి, జూలై 24(క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని రేవల్లే గ్రామానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చెరువుతో ఆదర్శ పాఠశాలకు వెళ్లే విద్యార్థుల కోసం బస్సు గ్రామానికి వస్తుందని యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు నల్లల అఖిల్ తెలిపారు విద్యార్థులు గత బిఆర్ఎస్ పాలనలో 10 సంవత్సరాల పాటు తమ రేవల్లే గ్రామం నుండి రాగంపేట వరకు కాలినడకన సైకిళ్లపై వెళ్లి ఆర్టీసీ బస్సు ఎక్కవాలని అన్నారు నాడు ఆర్టీసీ అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోలేదని అన్నారు తమ గ్రామం నుండి మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలకు విద్యార్థులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం లకు వివరించగానే వారు తక్షణమే ఆర్టీసీ ఉన్నత అధికారులతో మాట్లాడి రేవల్ల గ్రామం వరకు బస్సును నడిపిస్తున్నారని తెలిపారు దీనివల్ల విద్యార్థులకు ప్రయోజనం కలిగిందని అన్నారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లల అఖిల్ పలువురు గ్రామస్తులు మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -ఎస్పీ శరత్ చంద్ర పవార్

**అత్యవసర సమయాలలో తప్ప బయటికి రాకూడదు**

**అత్యవసర సమయంలో డయల్ 100, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.**



**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):-** జిల్లాలో రానున్న మూడు రోజులు విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, జిల్లా ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అత్యవసర సమయంలో తప్ప, బయట తిరగరాదని, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎడతెరపి వర్షాల కారణంగా ప్రయాణ సమయంలో వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉందని, కావున పరిమిత వేగంతో వాహనాలు నడపాలని, అతివేగం వల్ల వాహనాలు ప్రమాదాల బారినపడే అవకాశం ఉందన్నారు. చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాలలో ఉండరాదన్నారు. అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని, కరెంటు స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్, ముట్టుకోరాదని ఆయన కోరారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళవద్దన్నారు. నది, నీటి వాగుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. పిల్లలను, వృద్ధులను ఒంటరిగా బయటకు పంపవద్దని, జిల్లా పోలీసు శాఖ 24 గంటలు మీకోసమే అప్రమత్తంగా ఉంటుందని, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు ప్రజల కోసమే ఉన్నారన్న విషయం మరిచిపోవద్దన్నారు.



## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

**చౌటుప్పల్, జూలై 24(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు 6వ వార్డ్ అధ్యక్షులు రావుల ముత్యాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అరిగే కిష్టయ్య, బొడ్డు ముత్యం, జిట్టా కృష్ణ, రావుల లింగస్వామి,రాగిరి సత్య నారాయణ, అస్లం ఖాన్, గ్యార సుధాకర్,మిద్దెల వీరేశం, జిట్ట వెంకటేష్, ఉదర కిషోర్, శ్రవణ్, బండి వెంకటేష్,చిత్రాల గణేష్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన స్రవంతి రెడ్డి

**పల్లా రాజేశ్వర్ రెడ్డినీ పరామర్శించిన నేతలు**



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ భవన్ లో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు పాల్వాయి స్రవంతి రెడ్డి మునుగోడు నాయకులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.జనగాం శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇటీవల కాలికి చికిత్స జరగగా హైదరాబాద్ లోని నివాసంలో కలిసి పరామర్శించారు. ఆరోగ్యము గురించి అడిగి తెలుసుకున్నారు.మారగొని అంజయ్య గౌడ్, మేకల శ్రీనివాస్ రెడ్డి,పాల్వాయి వెంకట్ రెడ్డి, జిట్టగొని మల్లేష్,సురిగి లింగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం తహసిల్దార్ కి వినతి పత్రం

**క్రైమ్ మిర్రర్ నాంపల్లి:** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు ఎస్ పిసి) నేతృత్వంలో దశల వారి పోరాటంలో భాగంగా గురు వారం నాంపల్లి మండల తహసీల్దార్ గూగులోతు దేవసింగ్ కి మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి కస్ప రాజు వెంకన్న మాట్లాడుతూ జి ఓ నెంబర్ 25 ను వెంటనే సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించాలని, 40 మందికి పైన విద్యార్థులు ఉంటే తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని అన్నారు. అనంతరం 26 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల యు టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి కస్ప రాజు వెంకన్న, మండల నాయకులు గారే సంపత్, నాగిళ్ల లక్ష్మణ్, శంకరయ్య, సైదులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపాక అమరుల స్మారకార్థం మెగా రక్తదాన శిబిరం.





**- ప్రారంభించిన డీసీసీబీ చైర్మన్ కుంభం, ఏసీపీ మధుసూదన్ రెడ్డి.**

**- రక్తదానం ప్రాణదానంతో సమానం : చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి.**

**సంస్థాన్ నారాయణపురం, జూలై 24(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం: మండలంలోని పుట్టపాక గ్రామంలో పుట్టపాక అమరవీరులు కామ్రేడ్ మర్రి నర్సిరెడ్డి , సుక్క అబ్బయ్య, నడికుడి శంకరయ్య, బచ్చయ్యల 26వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ - డివైఎఫ్ఐ ఆద్వర్యంలో ఎమ్మెన్నార్ ట్రస్ట్ సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. నల్గొండ జిల్లా కేంద్ర ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ సహకారంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో గ్రామానికి చెందిన 58 మంది యువకులు రక్తదానం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి, నల్గొండ డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కుంభం శ్రీనివాసరెడ్డి, మధుసూదన్ రెడ్డిలు మాట్లాడుతూ రక్తదానం అన్ని దానాల్లో కన్నా గొప్పదానం అని అన్నారు, రక్తదానం చేయడం అంటే ఒకరికి ప్రాణం ఇవ్వటంతో సమానమని, ఇటువంటి కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తున్న ఎస్ఎఫ్ఐ - డివైఎఫ్ఐ కమిటీలను, ఎమ్మెన్నార్ ట్రస్ట్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలో అనేక స్వచ్ఛంధ కార్యక్రమాలను, గత ఏడు సంవత్సరాలుగా రక్త దాన శిబిరాలను ఏర్పాటు చేయడం అందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పేదలకు, ఇతర రోడ్డు యాక్సిడెంట్ల వంటి ఆపద సమయంలో అవసరమైన వ్యక్తులకు రక్తం అంద చేయొచ్చు అన్నారు. ఆరోగ్యమైన వ్యక్తులు ప్రతి మూడు నెలలకి ఒకసారి రక్తం ఇవ్వొచ్చు అని, రక్తం ఇచ్చిన వ్యక్తులకు కూడా కొన్ని రోజులలో కొత్త రక్తం వచ్చి ఆరోగ్యంగా ఉంటారు అని అన్నారు. యువకులు విధిగా రక్తదానం అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. గ్రామీణ ప్రాంత యువకులు కూడా రక్తదానానికి ముందుకు రావడం, ప్రతి సంవత్సరం దాదాపు 50 యూనిట్ల కి పైగా అంద చేయడం హర్షించదగ్గ విషయం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రక్తాన్ని నల్గొండ కేంద్ర ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ కు అందచేశారు. రక్తదానం లో పాల్గొన్న యువకులకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ సర్టిఫికెట్స్ ప్రదానం చేసారు. ఈ విషయంలో పుట్టపాక గ్రామ యువత అందరికి ఆదర్శమని వీరు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెన్నార్ ట్రస్ట్ చైర్మన్ మర్రి వసంత నర్సిరెడ్డి, సీనియర్ జర్నలిస్టు మర్రి మహేందర్ రెడ్డి, ట్రస్ట్ కోశాధికారి మర్రి మనోహర్ రెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు దొంతగాని పెద్దులు, అయితరాజు గాలయ్య, పిట్ట రాములు, ఎస్ఎఫ్ఐ - డివైఎఫ్ఐ నాయకులు దొంతగాని అమరెందర్, కొత్త శ్రీకాంత్, గాజుల మహేష్, బోయినీ మల్లేశ్, జోకు మహేష్, నడికుడి నరసింహ,నాగరాజు, పానుగుల శంకరయ్య,ముంత సాయి, వంగూరి సాయి కిరణ్, సాయి కృష్ణ, కర్నాటి నరేష్, కిరణ్, శ్రవణ్, ఐతరాజు లింగస్వామి, పంకర్ల వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి పోలీస్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ గురువారం కల్వకుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ రిజిస్టర్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ కి వచ్చే పిటిషన్ లను నమోదు చేస్తున్నారా.. లేదా రోజుకి ఎన్ని పిటిషన్ లు వస్తున్నాయి.. వాటిని ఏ విధంగా పరిష్కరిస్తున్నారు.. అని రిసెప్షనిస్ట్ మహాలక్ష్మి ని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ లాక్ అప్ రూమ్ ని పరిశీలించి లాకప్ రూమ్ ని ఏవిదంగా నిర్వహిస్తున్నారని డ్యూటీ లో వున్న హెడ్ కానిస్టేబుల్ ని అడిగి తగిన సూచనలు చేశారు. నేమ్ ప్లేట్, యూనిఫామ్ సరిగ్గా లేనందున డ్యూటీలో వున్న ప్రతి ఒక్కరు యూనిఫామ్ ని నిబంధనలకు అనుగుణంగా ధరించాలని, మళ్ళీ ఇలాంటి తప్పులు చేస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఏఎస్సై లను హెచ్చరించారు..అనంతరం డి.ఎస్.పి వెంకట్ రెడ్డి, సిఐ నాగార్జున తో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన దొంగతనాల ఇన్వెస్టిగేషన్ ఎంత వరకు వచ్చింది అని తెలుసుకున్నారు.. పట్టణంలో జరిగిన దొంగతనాలను చేధించి, దొంగతనాలు జరగకుండా పెట్రోలింగ్ చేయాలనీ సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశీలించి వర్షాకాలంలో పెరిగే పిచ్చి మొక్కలను తొలగించి, దోమలు లేకుండా చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని సూచించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కల్వకుర్తిలో కాలనీలు పెరుగుతుండడంతో కొన్ని కాలనీలు దూరంగా ఉండి జనసంచారం తక్కువగా వున్న ప్రాంతాలలో తప్పకుండ ఆయా కాలనీ ప్రజలు, కాలనీ సంఘాలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

